## గ్రామ నక్షా రోడ్లను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్



నక్షా రోడ్డును పరిశీలిస్తున్న వికారాబాద్ జిల్లా శిక్షణ కలెక్టర్ ఉమాహారతి

**కోట్‌పల్లి, జూలై 18,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామానికి సంబంధించిన నక్షా రోడ్లను గురువారం నాడు వికారాబాద్ జిల్లా శిక్షణ కలెక్టర్ ఉమా హారతి పరిశీలించారు.గత సోమవారం నాడు ప్రజావాణీలో గ్రామానికి చెందిన పలువురు రైతులు గ్రామ పంట పోల్లాలకు వెళ్ళే నక్షా రోడ్లు, కబ్జాలకు గురి అవుతున్నాయని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ నేపథ్యంలో అమె గ్రామానికి వచ్చి ఎల్లమ్మ గుట్ట వరకు గల నక్షా రోడ్డును పరిశీలించేందుకు సదరు రైతులతో కలిసి కాలినడకన రెండు కిలో మీటర్లు మేర నడుచుకుంటూ వెళ్ళి పరిశీలించారు. ఆమె వెంట కోట్‌పల్లి తహశీల్దార్ ఆశా జ్యోతి, మండల సర్వేయర్ రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# అవుట్ సోర్సింగ్ సేవలకు సీల్డ్ టెండర్లు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్,జులై 18, ప్రభాతవార్త:** జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన అవుట్ సోర్సింగ్ సర్వీసుల ఏర్పాటు చేయటం నిమిత్తం రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు సీల్ టెండర్లు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ల డాక్యుమెంట్లను జిల్లా ఉపాధి కల్పనాధికారి నుంచి జులై 26 తేదీ లోపు కార్యాలయ పని దినాల్లో పొందవచ్చని సూచించారు. ఆసక్తి గల ఏజెన్సీల నుంచి సీల్ టెండర్లను జూలై 20 నుంచి 26వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. సీల్ టెండర్లను జూలై 27 ఉదయం 10.30 గంటలకు అందుబాటు ఉన్న ఏజెన్సీల సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో టెండర్లను తెరవడం జరుగుతుందని తెలిపారు. టెండర్ ఫారాలు, ఇతర వివరాలకు జిల్లా ఉపాధికల్పనాధికారిని సంప్రదించాలని సూచించారు.



పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డిపై అవిశ్వాస నోటీసు జిల్లా కలెక్టర్‌కు అందజేస్తున్న కార్పోరేటర్లు

## మేయర్‌పై అవిశ్వాసం కలెక్టర్‌కు నోటీసు అందజేత

**బోడుప్పల్, జులై 18 (ప్రభాతవార్త) :** పీర్జాదిగూడ నగర పాలక సంస్థ మేయర్ జక్కా వెంకట్ రెడ్డిపై మెజారిటీ కార్పోరేటర్లు అవిశ్వాస నోటీసు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు అంజేశారు. మొత్తం 26మంది కార్పోరేటర్లకుగాను 19 మంది కార్పోరేటర్లు అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేశారు. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్‌తోపాటు కార్పోరేటర్లు కేతావత్ సుమన్ నాయక్, బైటింటి శారదా ఈశ్వర్‌రెడ్డి, యాసారం మహేశ్వరి, బొడిగె స్వాతిగౌడ్, మాడుగుల చంద్రకళ చంద్రారెడ్డి, బచ్చ రాజు, వీరమల్ల సుమలత సత్యనారాయణ, మద్ది యుగంధర్‌రెడ్డి, అమర్ సింగ్, తూంకుంట ప్రసన్న లక్ష్మి శ్రీధర్‌రెడ్డి, పాశం శశిరేఖ బుచ్చియాదవ్, కుర్ర శాలిని, బండి రమ్య సతీష్‌గౌడ్, అలువాల సరిత దేవేందర్, కౌడె పోచయ్య, పిట్టల మల్లేష్, భీంరెడ్డి నవీన్‌రెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి తదితర కార్పోరేటర్ల అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేశారు. వీరికి మద్దతుగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ ఇంచార్జి తోటకూరి వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చాంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తదితరులు జిల్లా కలెక్టర్‌ను కలిశారు.

## రైతు వేదికలో రుణమాఫీపై విడియో కాన్ఫరెన్స్



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు

**ధారూర్,జులై 18, ప్రభాతవార్త:** ధారూర్ మండల కేంద్రంలోని గురువారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో అరధికారులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ చైరస్తాలో ముఖ్యమం త్రి రేంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర సభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో తహ సీల్దార్ సాజిదాబేగం ఎంపిడివో నరసింహులు ఏవో ఝాన్సీ లక్ష్మి ఏఈవోలు సంజీవ్ రాథోడ్ హరి ప్రసాద్‌గౌడ్ మల్లేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి మాజీ జెడ్పిటిసి రాములు పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి నాయకులు బాబాకాన్‌నారాయణరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్‌రెడ్డి



సిఎం చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న విశాల శ్రవణ్‌రెడ్డి

**కేశంపేట,జులై 18, ప్రభాతవార్త:** కేశంపేట మండలపరిధిలోని అల్వాల గ్రామంలో గురువారం రైతు వేదిక వద్ద జరిగిన రైతురుణమాఫీ సంబరాలలో పాల్గొన్న కేశంపేట మండల తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి రుణమాఫీ జరిగిన సం దర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నందుకు రైతుల తరుపున సిఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మాజీ ఎంపిటిసి సురేష్‌రెడ్డి ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి వ్యవసాయ అధికారి శిరీష ఆయా శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## కబేళాకు తరలిస్తున్న పశువుల డీసీఎం పట్టివేత

### ఆవు, ఎద్దు మృతి..కేసు నమోదు

**ఘట్‌కేసర్, జూలై 18, ప్రభాతవార్త:** జంతువధశాలకు తరలిస్తున్న పశువులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఘ ట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు. డీసీఎంలో అక్రమంగా కభేళాకు పశువులను తరలిస్తున్నారన్న సమాచారంతో బైపాస్ రహదారి చౌరస్తాలో ఘట్‌కేసర్ పోలీసులు తనిఖీలు జరిపారు. అనుమానంతో ఐచర్ డీసీఎం ఆపి చూడగా అందులో కృరంగా తరలిస్తున్న 39 ఆవులు, 29 ఎద్దులు ఉన్నాయి. డ్రైవర్ నేనావత్ రాజు (20)ను అదుపులోకి తీసుకొని విచారించగా సభావత్ విజయ అనే వ్యక్తి పశువులను ఒడిశా రాష్ట్రంలోని నవరం గ్పూర్‌లో కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని బహుదూర్‌పుర కభేళాకు తరలిస్తున్నాడని తెలిపారు. పోలీసుల నుంచి తప్పించుకోవడానికి డీసీఎం వాహనం నంబర్ ప్లేట్ మార్చి తిప్పుతున్నాడని పోలీసులు గుర్తించారు. డీసీఎంలో ఆవులు, ఎద్దులను కట్టేసి ఒకదానిపై ఒకటి వేసి కృరమైన విధంగా కభేళాకు తరలిస్తుండగా అందులో ఒక ఆవు, మరొక ఎద్దు మృతి చెందాయి. పట్టుకున్న ఆవులను జియాగూడలోని గోశాలకు తరలించి డీసీఎంను సీజ్ చేసి నిందితులపె కృట్లీ ఆఫ్ యానిమల్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ సైదులు తెలిపారు. ఒడిశా నుంచి డీసీఎంలో పశువులను తరలిస్తున్న డ్రైవర్ నేనావత్ రాజును గోరక్షకి చెందిన శ్రీకాంత్, పవన్ మరో ఇద్దరు వ్యక్తులు బైక్‌లపై వచ్చి యంనంపేట్ చౌరస్తాలో నుంచి ఓఆర్ఆర్ వైపు కొంత దూరం వెంబడించి అడ్డుకొని కొట్టినందుకు రాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అధైర్యపడొద్దు.. అర్హులందరికీ రుణ మాఫీ

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జూలై 18, ప్రభాతవార్త**



సిఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న డిఎఓ మేరిరేఖ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, పలువురు అధికారులు,నాయకులు,రైతులు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణ మాఫీ అర్హులైన రైతులందరికి వర్తిస్తుందని, ఏ రైతు కూడ అధైర్యపడవద్దని, ఈ రుణమాఫీ అనేది రైతులకు పండుగలాంటిదని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ రైతు వేధిక నుంచి రుణమాఫీ సంబరాలు, నగరం నుంచి సిఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్బంగ రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ రైతు రుణమాఫీ 2,826మందికి వస్తుందని సుమారు 12.96 కోట్ల రూపాయలు అని అన్నారు. శామీర్‌పేట మండలంలో 805మంది రైతులకు 4.13కోట్ల రూపాయల రుణమాఫీ వస్తుందన్నారు. అయితే రైతుల ఖాతాల్లో రుణమాఫీ రుపాయలు వెంటనే ఇక జమ కానున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు రుణ భారాన్ని తగ్గించటానికి రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయటానికి గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల లోపు వారికి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందని, ఇక రుణమాఫీ జీరో ఏర్పడనున్నట్లు, రైతులు తిరిగి పంటలు సాగు చేయటానికి బ్యాంకులకు రైతుల వెళ్లి రుణాలు రెన్యువల్ చేసుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులు రాని వారు అధైర్య పడకుండ రెండవ, మూడవ విడతలుగా ఉంటుందని, చిన్న సమస్యలు ఉన్నా వాటిని వ్యవసాయ అధికారులు పరిష్కరించటానికి సహకరిస్తారని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మేరి రేఖ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మండల స్పెషల్ ఆఫీసర్ సైదులు, మండల ఎఒ.రమేశ్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపిడిఓ మమతాబాయి, లీడ్ బ్యాంకు అధికారి శివప్రసాద్, ఎఒలు సుధారాణి, ఆసియాభేగం, ఎఇఒ రవి, ఆర్ఐ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, జి.బాల్‌రాజ్‌గౌడ్, మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, మండల మాజీ రైతు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అద్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరక్టర్ భూమిరెడ్డి, మరి కొందరు, మండల కాంగ్రెస్ నాయకులు తుంకి బిక్షపతి, తుంకి రమేశ్, యు.వెంకటేశ, వై.బిక్షపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,పలు గ్రామాల కార్యదర్శులు, బ్యాంకుల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత రైతు వేధిక వద్ద కలెక్టర్ గౌతమ్ మొక్కలను నాటారు. ఆ తరువాత రుణ మాఫీ సంబరాల్లో భాగంగ సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.

**ఎంసి మండల కేంద్రంలో..రుణమాఫీ సంబరాలు**

మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేధిక వద్ద రైతు రుణమాఫీ సంబరాలు జరుపుకుని సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ చరిత్రాత్మక ఘట్టం

## ఉమ్మడి జిల్లాల్లో అంబరాన్నంటిన రైతుసంబరాలు



నందిగామలో రైతు రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్

**నందిగామ,జులై 18, ప్రభాతవార్త:** రైతు రుణమాఫీపై సిఎం రేవంత్‌రెడ్డిఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతాంగానికి రుణ మాఫీ డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయడం ఓ చారిత్రాత్మక ఘట్టం సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ స్పష్టం చేశారు. గురువారం నందిగామ మండల కేంద్రంలోని రైతురుణమాఫీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కా ంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ఆధ్వర్యంలో రైతు ప్రజానీకం కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం పలికారు. నందిగామలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం భాజంత్రీలతో మేల తాళాల మధ్య టపాకాయలు పేలుస్తూ భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపిఎం శివశంకర్ గౌడ్ ఎంపిడివో సునీత తాజామాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ చంద్రపాల్‌రెడ్డి దేపల్లె కుమారస్వామి గౌడ్ కాంగ్రెస్ నాయకులు బాబర్ అలీఖాన్ పశువుల బుచ్చయ్య చెంది తిరుపతిరెడ్డి పాండురంగారెడ్డి నందిగామ చేగూరు పిఏసిఎస్ చైర్మన్లు రాజగోపాల్ జి అశోక్ ఏనుగొండ రమేష్‌గౌడ్ కావాలి కృష్ణ ధరూర్ సతీష్ పాటిల్ జనుగుంట్ల నవీన్‌గౌడ్ ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ శ్రేణులు రైతులు పాల్గొన్నారు.

**రైతు వేదిక పరిసరాల్లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే**

రైతురుణమాఫీ సంబరాల్లో భాగంగా గురువారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న రైతువేదిక పరిసరాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ మొక్కలు నాటారు. వ్యవసాయ శాఖ అదికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మొక్కలు నాటించారు. పండుగ వాతావరణంలో జరిగిన వన మహోత్సవంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ మండపార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ఎంటిటిసిలు కొమ్ము కృష్ణ చంద్రపాల్ రెడ్డి దేవల్లె కుమార్‌గౌడ్ కా ంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య కావలి కృష్ణ తదితరులు ఉన్నారు.

**రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**కోట్‌పల్లి, జూలై 18, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్రంలో రైతాంగాన్ని ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణాలు మాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ రోజు రూ,1,లక్ష, రూపాయాల వరకు అమలు చేసినందుకు కోట్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ చిత్ర పాట్టానికి పాలభిషేకం చేశారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక రైతులకు రూ, 2, లక్షల వరకు ఆగష్టు 15,లోపు రుణమాఫీ చేయ డం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కసారి మాట ఇస్తే అదే మాట ప్రకారం అమలు చేసి తీరడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, కోట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంజయ్య, కోట్‌పల్లి మాజీ సర్పంచు నక్కల విజయలక్ష్మి, నాయకులు తదితరులు పాల్గోన్నారు,

**వ్యవసాయ రంగ చరిత్రలో గుర్తుండిపోయే రోజు**

**చేవెళ్ల, జులై 18 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగ చరిత్రలో ఈరోజు స్థిరస్థాయిగా నిలిచిపోతుందని ఒకేరోజు రూ.7వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో రుణమాఫీ సంబరాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎన్నికలు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చుతుందని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గత పాలకుల ఇష్టానుసారంగా 7వేలకోట్ల అప్పులు తెచ్చి ఖజానా ఖాళీ చేశారర్నారు. అప్పులకు వడ్డీ చెల్లించడమే కష్టంగా ఉందని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే లక్ష్యంగా రేషన్ కార్డులతో సంబంధం లేకుండా భూమి పాసుబుక్ ఉన్న ప్రతి రైతుకు పంట రుణాలు మాఫీ చేస్తున్నారన్నారు. మొదటి విడుతగా ఈ రోజు లక్షలోపు రుణాలు ఈనెల ఆఖరిలో రూ.1లక్ష50వేల రుణాలు, ఆగస్టులో మాసంలో రూ.2లక్షల రుణాలను మాఫీ చేయనున్నారని తెలిపారు. ప్రభుత్వం మంచి పనిచేసినప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు.గత ప్రభుత్వం కూడా రుణమాఫిపై హామీ ఇచ్చింది కానీ ఐదు సంవత్సరాలుగా రుణమాఫీ తీర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మీడియో కాన్ఫరెన్స్‌లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదితరులు



సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర సభాపతి గడ్డంప్రసాద్‌కుమార్, చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి

**రుణమాఫీ చారిత్రాత్మకం**

**ఇబ్రహీంపట్నం, జులై 18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల పక్షాన తీసకున్న పంటల రుణమాఫి చారిత్రాత్మకమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కొనియాడారు. పంటల రుణమాఫి ప్రారంభోత్సవ సంబరాలు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబరాన్ని అంటాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా నుండి ఉప్పరిగూడ రైతువేదిక వరకు భారీ ర్యాలీగా వెళ్లి రైతులతో కలిసి, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన మీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని మాట ఇస్తే తప్పదని మరోసారి నిరూపించుకుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆర్డీఓ అనంత రెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ఏడిఏ దివ్యజ్యోతి, ఏవో వరప్రసాద్, తహసీల్దార్ సునిత, మున్సిపాలిటీ ఛైర్మన్‌లు మర్రి నిరంజన్ రెడ్డి, కప్పరి స్రవంతి, వైస్ ఛైర్మన్ బర్ల మంగ, కాంగ్రెస్ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి, మహిపాల్, గురునాథ్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, మంకాల దాసు, కోడూరి రమేష్ తదితరులున్నారు.

# రుణమాఫీ డబ్బులు నేరుగా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలి

## బ్యాంకర్లు,వ్యవసాయాధికారులకు కలెక్టర్ ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త** రైతు రుణమాఫీ ద్వారా జమ అయ్యే డబ్బులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బ్యాంకర్ల సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి,అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.జిల్లాలో 46,633 మంది రైతులకు రూ.256.26కోట్ల రూపాయలు రుణమాఫీ లభించనుందని చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ పథకం ద్వారా ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా రైతుల ఖాతాల్లో జమ అయిన రుణమాఫీ డబ్బులు నేరుగా వారికే అందేటట్లు చూడాలన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల జాబితాను డిస్ప్లే చేయాలన్నారు.రైతులకు సంభందించిన 1-బి ఆధార్‌కార్డు,భూమికి సంభందించిన పాస్ పుస్తకం తదితర డాక్యుమెంట్‌లు తీసుకొని రెన్యూవల్ కోసం బ్యాంకుకు రావాలని సూచించారు.ప్రతి గ్రామపంచాయతీలో రైతులకు సంభందించిన వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.జాబితాలో రైతుల పేర్లు లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్‌లో రుణమాఫీ సహాయ కకేంద్రం టోల్ ఫ్రీ నెంబర్9989291049,9000470989లను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం యాదగిరి,ఎస్బిఈఐ రిజినల్ మేనేజర్ పల్లంరాజు, యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా,తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోఅపరేటివ్ బ్యాంకు,ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు



**తలకొండపల్లి,జులై 18, ప్రభాతవార్త:** రంగారెడ్డి తలకొండపల్లి మండలం వెల్జాల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చెప్పిన మాట కట్టుబడి గురువారం రైతుల రుణమాఫీ చేసిన సందర్భంగా గ్రామంలోని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం రైతు వేదికలో సిఎం రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డినారాయణరెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు.వ్యవసాయం శాఖ అధికారులు శిరీష అనిత మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్ మూర్తి మల్లె కేడి అంబాజీ సుధాకర్‌రెడ్డి మాజీ ఉపసర్పంచులు నర్సింలు అజీజ్ మండల కాం గ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు ఎండి అబ్బాస్ నాయకుల పిఅశోక్ బాబు సి వెంకట్‌రెడ్డి కృష్ణ య్య గౌడ్ దశరథ బన్సీలాల్ ఎండి యూసుఫ్ సి లింగం యాదవ్ వద్దేరాజు నరేష్ చింతకాయల లక్ష్మణ్ ఎండి ఇర్ఫాన్ పులిజాల విష్ణు శ్రీను భాస్కర్ ఇస్తారి శంకర్‌రెడ్డి రవి పరశురాములు దేవేందర్ మల్లేష్ అజయ్ వానరాశి గణేష్ శివ జంగయ్య వెంకటయ్య కృష్ణయ్య చిన్నరాజు తదితరులుపాల్గొన్నారు.


ప్రయాణికులతో రద్దీగా వెళ్తున్న ఆర్టీసి బస్సు

## డయల్ యువర్ డీఎంలో చెప్పినా ఫలితం నిల్..!

**యాచారం, జూలై18, ప్రభాతవార్త:** యాచారం మండల కేంద్రం నుంచి కందుకూరు ప్రధాన రహదారి వైపు రవాణా సౌకర్యాలు అంతం తమాత్రంగానే ఉన్నాయి. అధిక సంఖ్యలో రవాణా సర్వీసులు లేకపోవడం వల్ల ఉన్న ఒకటి రెండు బస్సులలో ప్రమాదకరంగా ప్రయాణం చేస్తూ రద్దీగా బస్సుల్లో వెళ్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం హైదరాబాద్ వరకూ రాకపోకలు సాగించేందుకు సైతం సరైన రవాణా సదుపాయాలు లేవని వాపోతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నామని పేర్కొంటున్నారు. యాచారం నుంచి కందు కూరు వైపు ప్రయాణికులకు సరిపడా బస్సులు నడిపించాలని పలు మార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అదనపు బస్సులు నడిపించాలని లేని పక్షంలో ఫుట్‌బోర్డులపై వేలాడుతూ ప్రయాణికులు రాకపోకలతో ప్రమాదాలు మరింతగా జరిగే అవకాశాలున్నాయి. వృద్ధులు వికలాంగులు బస్సులు ఎక్కాలంటేనే ఇబ్బందులు పడుతున్నారు. బస్సులలో ఎక్కలేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే విషయం డయల్ యువర్ డిఎం ప్రోగ్రామంలో ఎన్ని సార్లు తెలిపినా కూడా పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ రూటులో బస్సు సర్వీసులను పెంచితే గ్రామీణప్రజానీకానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుందని ప్రజలు ఆశిస్తున్నారు.

## చౌదర్పల్లిలో రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్


రైతు వేదిక భవనంలో పాల్గొన్న అధికారులు రైతులు

**యాచారం, జూలై18, ప్రభాతవార్త:** యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ వివిధ శాఖల అధికారులు కలిసి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొని రైతురుణమాఫీ విధి విధానాలపై అవగాహన కల్పించారు. రైతులు ఎంతో ఆనందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకేసారి రుణ మాఫీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన ఓబీసీసెల్ అధ్యక్షుడు


ఎంబీసీ చైర్మెన్ సన్మానిస్తున్న వడ్డే శేఖర్

**కొత్తూర్, జూలై 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన జారిపేట జైపాల్‌ను కొత్తూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ అధ్యక్షుడు వడ్డే శేఖర్ గురువారం ఆయనను హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత ప్రభుత్వాల హయంలో వడ్డెరులకు గుర్తింపు లభించలేదని నేడు సీఎం రేవంత్‌రెడ్డి వడ్డెరలను గుర్తించి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవిని కట్టబెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర సీఎంకి వడ్డెర సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు అలిమళ్ల శేఖర్, ఆశోక్, మహేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సెల్‌ఫోన్లు రికవరీ చేసిన పోలీసులు




**నవాబుపేట జూలై 18 ప్రభాతవార్త** ఆయా గ్రామాలకు చెందిన వ్యక్తులు విలువైన సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈ నేపథ్యంలో పులుమామిడి గ్రామానికి చెందిన ఎండి గౌస్ అంజయ్య ఆర్కతలకు చెందిన వేణుమాదవ్ మీనపల్లికాలాన్ చంద్రశేఖర్ కద్చర్ల పెద్ద సాహెబ్ ఎల్లకొండకు చెందిన మల్లేషంలు పోలీసులను ఆశ్రయించారు. దీంతో స్పందించిన ఎస్ఐ భరత్ భూషణ్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ద్వారా సెల్ ఫోన్లను రికవరీ చేశారు. వాటిని గురువారం బాధితులకు అందజేశారు.

## హక్కులు సాధించేవరకు పోరాటం

**ఆమనగల్లు, జూలై18, ప్రభాతవార్త:** తమ న్యాయమైన హక్కులను సాధించేవరకు పోరాటాలు సాగిస్తూనే ఉంటామని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని, కార్మికుల హక్కులను కాపాడాలని వారు నినదించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం ప్రతినిధులు ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై నిరవధిక సమ్మె చేపట్టారు. అధ్యక్షురాలు ఉప్పు పద్మ, ఏరియా కన్వీనర్ జె. పెంటయ్యలు మాట్లాడుతూ గత 6నెలలుగా జీతాలు, గుడ్ల బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి గోజి, యాదమ్మ, కవిత, పార్వతమ్మ, భారతమ్మ, పెంటమ్మ, శంకరమ్మ, ఈదమ్మ, ఇందిరమ్మ, అలివేలు, సఫీయబేగం, అనంత, ఖాజాబీ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎస్పీ

**వికారాబాద్,జూలై 18, ప్రభాతవార్త:** ఇటీవల మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తూ అనా రోగ్యంతో మృతిచెందిన హోంగార్డ్ బలవంత్ కుటుంబ సభ్యులకు జిల్లా హోంగార్డ్ సంఘం నాయకులు వారి వంతు ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ డేవిడ్ విజయ్, హోంగార్డ్ సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్, హోంగార్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్ పాషా, హోంగార్డ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.


ఆమనగల్లులో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు


ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, నేతలు

# రైతును రాజును చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ఆమనగల్లు, జూలై18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకుంది. బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, పట్టణ కన్వీనర్ వస్పుల మానయ్యల ఆధ్వర్యంలో జరిగిన సంబురాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ మండల ఉపాధ్యక్షుడు జక్కు అనంతరెడ్డి, నిట్టనారాయణ, ఎంగలి ప్రసాద్, వస్పుల శ్రీశైలం, గాజుల సురేష్, రాఘవేందర్, కృష్ణానాయక్, ఖాదర్‌ఖాద్రి, అఫ్రోజ్, విజయ్‌రాథోడ్, నాజర్, కాలె మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మెకానిక్‌బాబా, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

### మర్పల్లిలో..

**మర్పల్లి జూలై 18 ప్రభాతవార్త :** అప్పుల్లోకూరుకుపోయిన రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫి చేయడం రైతులకు వరంలాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్‌యాదవ్ అన్నారు. గురువారం నాడు లక్షరూపాయల వరకు రైతుల రుణమాఫి చేయడంతో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంవద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆగస్టు 15 వరకు ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫి జరుగుతుందన్నారు. మండలంలోని వివిద గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు సుభాష్ యాదవ్, రామేశ్వర్, కలీమొదీన్, సురేష్, శేకర్, దివాకర్, ఫస్సీ, రాసన్న, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్ రూరల్, జూలై 18 (ప్రభాత వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తుండటంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. గురువారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్ గుప్త ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ నాయకులు నయీమ్, శంకర్‌నాయక్, తార్యానాయక్, ఎస్.ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, దాము, బాల్‌రెడ్డి, అంజద్, సాయిలు, రాంరెడ్డి, అశ్వాఖ్, రాజునా యక్ తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ రూరల్‌లో..

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 18, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్షా రూపాయల వరకు మొదటి విడతలో రుణమాఫీ చేసినందుకు అవుశాపూర్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు రైతులకు మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేసిందని అన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సల్మాన్‌ఖాన్, నాయకులు డొంకెని శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రమేష్, ఊట్కూరి శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, ముద్దం మల్లేశ్ యాదవ్, అక్బర్, ఏలుసాని సురేశ్ యాదవ్, ఎ. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


పెద్దేముల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

### రుణమాఫీ చేయడంతో రైతన్నల హర్షం

**కోట్‌పల్లి, జూలై 18, ప్రభాతవార్త;** కోట్‌పల్లి, మండల కేంద్రంతో పాటు మోత్కుపల్లి, బార్వాద్, రాంపూర్, జిన్నారం, కోత్తపల్లి, కంకణాలపల్లి, కరీంపూర్, జిన్నారం, ఇందోల్, ఒగ్లాపూర్, తదితర గ్రామాలల్లో గురువారం నాడు రైతులకు రుణమాఫీ ప్రభుత్వం అమలు చేయడంతో రైతన్నలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ చిత్ర పట్టానికి పాలభిషేకం చేసి ఒక్కరినొక్కరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోత్కుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్, రాజేందర్‌రెడ్డి,దుర్గంచెర్వు పాండు, రైతన్నలు తదితరులు పాల్గొన్నారు,

### రైతును రాజు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**తాండూరు, జూలై 18, ప్రభాతవార్త :** రైతును రాజు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రభుత్వం రైతు రుణమాఫీ అమలుపై గురువారం తాండూరులో కాంగ్రెస్ పార్టీ నేతలు సంబరాలు జరుపుకొన్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆద్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి జెండా పట్టుకొని ఉత్సాహంగా కదిలారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో పాటు ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు గాజీపూర్ నారాయణరెడ్డి, కరణం పురుషోత్తంరావు, డాక్టర్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొని సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### రుణమాఫీతో అంబరాన్ని అంటిన సంబరాలు

**పెద్దేముల్, జూలై 18, ప్రభాతవార్త:** ఎంతో కాలంగా రైతులు ఎదురుచూస్తున్న రుణమాఫీ కావడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. గురువారంసిఎం రేవంత్‌రెడ్డి రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు విడుదల చేయడంతో పెద్దేముల్ మండల కేంద్రంలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు,శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతువేదికలో నిర్వహించిన సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కోటపల్లిమార్కెట్ కమిటి చైర్మెన్ జి.అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ రియాజ్, డిఎల్‌డిఏ మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, ఉపాధ్యాక్షులు ఎల్లారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు గోపాల్, వర్కింగ్‌ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రుణమాఫీ చేసి సిఎంరేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. భవిషత్తులో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న వారికి చేయూతనిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిషన్, మండల వ్యవసాయ అధికారి నసీర్, ఆర్ఐ రాజురెడ్డి, ఏఈఓ బాలు, మాజీ యంపిటిసి విద్యాసాగర్,నాయకులు కోహీర్ రవి,ఆనందచారీ, డివై నర్సిములు,రాము నాయక్, కోటపల్లి బందెప్ప తదితరులు పాల్గొన్నారు.

### రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

**మేడ్చల్, జూలై 18. ప్రభాతవార్త :** రైతు రుణమాఫీ నిర్ణయం చారిత్రాకమైనదని, సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట నెరవేర్చారని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ రైతు వేదికలో గురువారం రైతు రుణమాఫీ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రొజెక్టర్ స్క్రీన్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని వినిపించారు. అనంతరం రైతులకు అధికారులు రుణమాఫీపై పలు సూచనలు చేశారు. కార్యక్రమ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రాజ్యమే లక్ష్యంగా సీఎం నేతృత్వంలో కాంగ్రెస్ సర్కార్ పని చేస్తున్నదని అన్నారు. రైతు రుణమాఫీ ఆగస్టు 15 లోపు విడుతల వారిగా రూ. 2 లక్షల వరకు ఇచ్చిన హామిని నెరవేరుస్తారని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామి రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చే విదంగా సీఎం ముందుకు సాగుతున్నారని, రైతు రుణమాఫీ ఏకకాలంలో చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ దిలీప్ కుమార్, ఎడిఎ వెంకట్రాంరెడ్డి, ఏఓ అర్చన, ఎంపడిఓ వసంత లక్ష్మీ, సింగిల్ విండో చైర్మన్‌లు రణదీప్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నాయకులు, రైతులుపాల్గొన్నారు.


మోత్కుపల్లి గ్రామంలో పాలభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతన్నలు



# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

## ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, జూలై 18. ప్రభాతవార్త :** మొక్కలను నాటి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా వాటిని సంరక్షించాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిలు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని మైసమ్మగూడలో గురువారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతకు మొక్కలు ఎంతో దోహదం చేస్తాయని, వానలు సకాలంలో కురువాలన్నా, జీవ కోటి మనుగడ సాగించాలన్నా చెట్లు అవసరమని అన్నారు. అటవీ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరు బాధ్యతతో ఇంటింటికి మొక్కలు నాటి వాటిని పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, పెంటయ్య, బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, హంస కృష్ణగౌడ్, సరస్వతి మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు బదిలీపై వెళ్ళడము సహజమే : మాజీ సర్పంచ్

పెద్దేముల్, జులై 18, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగులు బదిలీపై వెళ్ళడము సహజమేనని మాజీ సర్పంచ్ పద్మమ్మ అన్నారు. గురువారంపెద్దేముల్ మండలం గొట్లపల్లి మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు గోబ్ర్యా, రాజేష్‌లు బదిలీకావడంతో వారిని గ్రామస్థులు, నాయకులు ఘనంగా సన్మానించారు. బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ వెంకటప్ప, ఏపీసి చైర్మెన్ శారద, నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాపరాతి లోడ్ లారీ బోల్తా .. నలుగురికి గాయాలు

**తాండూరు, జూలై 18, ప్రభాతవార్త :** ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి నాపరాతి లోడ్‌తో వెళ్తున్న మరో లారీ బొల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌తో సహా నలుగురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఈ సంఘటన గురువారం తాండూరు మండలం గౌతాపూర్ సమీపంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కరణ్ కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు మండలం బెల్కటూర్ గ్రామానికి చెందిన స్వామి, లింగప్ప పరశురాం, రాములు కార్మికులుగా నాపరాతి లారీల్లో ఉన్న బండలను అన్‌లోడ్ చేస్తుంటారు. గురువారం బెల్కటూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సైదులు ఓగీపూర్ గ్రామం నుండి నాపరాతి లోడ్‌తో తాండూరు పట్టణానికి కార్మికులతో కలిసి వస్తున్నారు. ఈ క్రమంలో గౌతాపూర్ గేట్ సమీపంలో ఎదురుగా వస్తున్న మరో లారీని తప్పిచబోయి నాపరాతి బండల లోడ్‌తో ఉన్న లారీ బొల్తా కొట్టింది. ఈ ఘటనలో లారీలో ఉన్న కార్మికులు స్వామి, లింగప్ప, పరుశురాం, రాములు గాయాలపాలయ్యారు. స్థానికులు గమనించి వెంటనే వారిని తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే, స్వామి తలకు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. అతివేగం అజాగ్రత్తగా నడిపిన లారీ డ్రైవర్ సైదులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన అరుణ

**వికారాబాద్,జూలై 18, ప్రభాతవార్త:** వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బదిలీపై వచ్చిన జి.అరుణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిపో మేనేజర్‌గా పనిచేసిన భక్షినాయక్ బదిలీపై వెళ్ళగా, ఆయన స్థానంలో ఆర్టీసీ బస్ భవన్‌లో పని చేస్తున్న జి.అరుణ బదిలీ పై వచ్చారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం డీఎం అరుణ మాట్లాడుతే, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, డిపో ను లాభాల బాటలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఉద్యోగికి తన వంతు సహకారం అందిస్తూ టీమ్ వర్క్‌తో డిపోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది తదితరులు ఉన్నారు.

## షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి : ఎంపి ఈటల

**మేడ్చల్, జూలై 18. ప్రభాతవార్త :** రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో గురువారం నిర్వహించిన వన మహోత్సవం అనంతరం విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ రైతులకు ఒకే కాలంలో రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు విధించకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. చెప్పేదొకటి చేసేదొకటిగా కాకుండా కొర్రీలు లేకుండా రైతులకు మేలు చేయాలని డిమాండ్ చేశారు.

## మేడ్చల్ మున్సిపల్ అభివృద్ధికి కృషి

**మేడ్చల్, జూలై 18. ప్రభాతవార్త :** మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో రూ 10 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక వార్డు కౌన్సిలర్ సుహాసితో కలిసి గురువారం మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్‌అలీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి సర్కార్ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తోంది

## మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెఎల్ఆర్


సమావేశంలో మాట్లాడుతున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, జూలై 18 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాలకు, రైతులకు, మహిళల కోసం పలు సంక్షేమ రాయితీతో కూడిన పథకాలను అమలు చేస్తుందని మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన రుణమాఫీ రైతులతో సమావేశమై ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాసన సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన పలు పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటి అంచలవారీగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని ఆయన స్పష్టం చేశారు. మహేశ్వరం మండలానికి తొలి రోజే లక్షలోపు రుణాలు రూ.10కోట్ల రూపాయాలను రైతుల ఖాతాలో వేదయం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ఎఐసిసి నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ రైతుల కోసం ఇచ్చిన హామీలలో భాగంగా రుణమాఫీ చేయడానికి రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తోందని కెఎల్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఆయన కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్ పై పేద మహిళలకు రూ.500 సబ్సిడీని మహిళల ఖాతాల్లో వేయడం జరుగుతుందని, ఇక ఉచిత విద్యుత్‌ను 200యూనిట్లలోపు వాడుకుంటున్న కుటుంబాలకు ఉచితంగా విద్యుత్‌ను కూడా సరఫరా చేస్తూ వారి ఖాతాలను జీరోగా గుర్తించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దాదాపు 30వేల మంది నిరుద్యోగులకు ఆయా ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందని, గత బీఆర్ఎస్ హయాంలో పేద ప్రజలకు ఒరిగిందంటూ ఏమిలేదన్నారు. రైతులను, నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని కెఎల్ఆర్ గత పాలకులపై విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల కాలంలో సబితాఇంద్రారెడ్డి ఈ ప్రాంతానికి పెద్దగా ఒరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. సబితాఇంద్రారెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని వాటిని మానుకోవాలని కెఎల్ఆర్ హితవు పలికారు. పేద ప్రజల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని మునుముందు మిగితా రైతులకు కూడా రుణమాఫీ మరో రెండు విడుతల్లో పూర్తిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపా భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏనుగు జంగారెడ్డి, కృష్ణనాయక్, ఉపేందర్, సత్యనారాయణ, ఈశ్వర్‌నాయక్, పాండు నాయక్, రాఘవేందర్‌రెడ్డి, విఠల్‌నాయక్, కుమార్, కాకీశ్వర్‌ముదిరాజ్,బి.లాజర్, ఎస్.సుభాష్, ఆవుల యాదయ్య, నందిగామ నర్సింహా, ప్రవీణ్, బాల్‌రాజ్, రాకేష్ పాల్గొన్నారు.


రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న రైతులు

## ఏకకాలంలో రైతురుణమాఫీ ఆనందంగా ఉంది

**మొయినాబాద్,జూలై 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ కార్యక్రమానిన రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు. గురువారం సాయంత్రం జరిగిన కార్య క్రమాన్ని మొయినాబాద్‌లోని రైతువేదికలో రైతులతోపాటు అధికారులు కాంగ్రెస్ నాయకుల వీక్షించారు. సిఎంరేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని విని ఏకకాలంలో రైతురుణమాఫీ ఆనందంగా ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి మండల వ్యవసాయాధికారి రాగమ్మ ప్రత్యేక అధికారి సంజయ్‌కుమార్ ఎంపిడివో సంధ్య ఏఈవోలు సునీల్ కుమార్ కా ంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి భీంభరత్ టిపిసిసి సభ్యులు షాబాద్ దర్ శ్యన్ అధికార ప్రతినిధి గౌరి సతీష్ మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య సీనియర్ నాయకులు మొత్కుపల్లి రాములు కీసర సంజీవరెడ్డి దారెడ్డి కృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్ మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనా న్నరు.

# దోమల హాట్‌స్పాట్‌లను గుర్తించి చర్యలు తీసుకోండి

* బస్తీలు, హాస్టళ్లు, ఖాళీ స్థలాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి
* షాపింగ్‌మాల్స్, సినిమా థియేటర్ల పరిశుభ్రతపై నివేదిక ఇవ్వండి
* వివిధశాఖల అధికారులకు జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి ఆదేశం


జూబ్లీహిల్స్‌లోని పార్కును పరిశీలిస్తున్న కమిషనర్ ఆమ్రపాలి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** నగరంలో దోమలు ఉత్పత్తి అయ్యే హాట్‌స్పాట్ లను గుర్తించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. ఈమేరకు గురువారం జోనల్ కమిషనర్‌లు, అడిషనల్ కమిషనర్ యుసిడి, హెల్త్, చీఫ్ ఎంటామాలజీ, కాల్ సెంటర్ ఎఎస్టీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అమ్రపాలి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణలో భాగంగ పాఠశాల, కాలేజీల్లో చేపట్టే అవగాహన కార్యక్రమాలు వెంటనే పూర్తి చేసి, హాట్‌స్పాట్‌లపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా బస్తీలు, భవన నిర్మాణ స్థలాల వద్ద, వసతిగృహాల్లో, ఓపెన్‌స్థలాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్ నిర్దేశించిన ప్రకారంగా చెత్త సేకరణ, డైలీ హాజరైనవారికి సర్కిల్, జోనల్‌వారీగా గుర్తించి అవార్డు ప్రధానం చేయాలని శానిటేషన్ అడిషనల్ కమిషనర్‌ను ఆదేశించారు. అదేవిధంగా స్వచ్ఛ ఆటోల హాజరు పరిస్థితి సరిగా లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోవాలని, ఈఎంఐ పూర్తి చేసిన స్వచ్ఛఆటో యజమాని సమక్రమంగా హాజరు కాకుండా, నిర్దేశించిన ప్రకారంగా చెత్తసేకరణ చేయని పక్షంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈఎంఐ పూర్తి కానీ స్వచ్ఛఆటో చెత్తసేకరణలోగానీ, సక్రమంగా హాజరుకాని పక్షంలో ఆసక్తిఉన్న నిరుద్యోగి కేటాయింపు చేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన జివిపిల తొలగింపు ప్రక్రియ వేగవతం చేయాలని స్వచ్ఛ ఆటోలో చెత్తవేయని కుటుంబాలను గుర్తించి ఆటోల్లో వేసేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. షాపింగ్ మాల్, సినిమా థియేటర్లలో టాయిలెట్‌లు పరిశుభ్రంగా ఉండే విధంగా ఫైర్‌సేఫ్టీ పరిశీలన చేసి సర్కిళ్ల వారీగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

**సివిల్ వర్క్స్‌టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలి...**

జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలో చేపట్టిన వివిధ సివిల్ వర్క్స్ టెండర్ల ప్రక్రియను వేగవంతం పూర్తి చేయాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి సంబంధిత అధి5కారులను ఆదేశించారు. గురువారం జూబ్లీహిల్స్ సర్కిల్‌లో కమిషనర్ పర్యటించి లోటస్‌పాండ్, పాత్‌వే, మంగోలియా బేకరీ వద్ద గల పార్కు, తదితరాలను పరిశీలించి ఆయా అధికారులకు పలు సూచనలు చేశారు. లోటస్‌పాండ్ లోని సివరేజ్ కనెక్షన్లను తొలగించాలని, నాలాలల్లో స్ట్రామ్‌వాటర్, ఫ్లోటింగ్ మెటీరియల్ రాకుండా మెష్ ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డ్యామేజ్ అయిన పాత్‌వేలకు వెంటనే రిపేర్లుచేయాలని సూచించారు. మంగోలియా బేకరీవద్ద నుంచి రోడ్‌నెంబర్ 44,45 వరకు రోడ్డు, సీవరేజిపనులు చేపట్టడానికి సంబంధించిన సివిల్ వర్క్స్ టెండర్ల ప్రక్రియను త్వరగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, ఈఈ విజయ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, వాటర్ వర్క్స్, స్పోర్ట్స్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే

**సంజీవరెడ్డి నగర్, జూలై 18, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీ నివాసయాదవ్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం సనత్‌నగర్‌లోని రవీంద్ర నగర్‌లో మొక్కలను ఆయన నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు విరివిగా మొక్కలు నాటాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం వలన కలిగే ప్రయోజనాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి, జీహెచ్‌ఎంసీ ఈఈ ఇందిరా, డీఈ మోహన్, వాటర్‌వర్క్స్ జీఎం హరిశంకర్, హార్టికల్చర్ అధికారి జ్యోత్స్న, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, ఎస్సార్‌నగర్ సీనియర్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, పి.శేఖర్, విజయ్‌సింగ్, జమీర్, రాజేష్ ముదిరాజ్, సరితాగౌడ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.


రవీంద్ర నగర్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

# 'కరిచి కండ లాగేస్తున్నాయి'

* వీధికుక్కల స్వైర విహారం
* చిన్నారులు బలవుతున్న సంఘటనలు
* ఫీవర్ హాస్పిటల్‌లో క్యూకడుతున్న బాధితులు
* ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** వీధికుక్కల దాడులపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కుక్క కాటు వల్ల సంభవించే చిన్నారుల వరుస మరణాలను ధర్మాసనం సీరియస్‌గా తీసుకుంది. ఈ ఘటనలపై చర్యలు ముమ్మరం చేయనందుకు తెలంగాణ సర్కారుకు ఆదేశాలు జారీ చేసింది. నగర రోడ్లపై వ్యర్థాలు అధికమవ్వడంతో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తూ దాడులకు పాల్పడుతున్నాయని, రహదారులపై పేరుకునే వ్యర్థాలను శుభ్రపరచాలని వ్యాఖ్యానించింది. శునకాల బారి నుంచి పసి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని, వచ్చే వాయిదాకు సరైన పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వాదనలలో భాగంగా శునకాల నిర్మూలనలు ముమ్మరం చేస్తామని, అందుకోసం ఆరు రాష్ట్ర స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఏజీ తెలిపారు. వీధికుక్కలకు స్టెరిలైజేషన్ చేసి వాటి సంతానోత్పత్తిని తగ్గించవచ్చని ఆయన అన్నారు. కాగా అది తాత్కాలికమేనని, జంతు సంక్షేమ కమిటీలతో సమన్వయం చేసుకుని పరిష్కార నిర్ణయం తీసుకోమని న్యాయస్థానం సూచిస్తూ, తదుపరి వాయిదాని వచ్చే వారానికి వేసింది. జవహర్‌నగర్‌కు చెందిన రెండేళ్ల బాలుడు విహాన్ వీధికుక్కల దాడిలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ మరణించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ పరిధిలో మాత్రమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కల దాడులకు తక్షణమే అవసర మైనమందులను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. వీధికుక్కల దాడులు తగ్గుముఖం పట్టే విధంగా పశు వైద్యులు, బ్లూ క్రాస్ ప్రతినిధులతో కమిటీ వేయమని చెప్పారు.

**కుక్కల సంఖ్య స్థిరం, దాడులు అధికం**

వీధికుక్కలన్నీ కలిసి గుంపుగా తిరుగుతూ దారినపోయే బాటసారుల్ని, ఇంటి ముందు ఆడుకునే చిన్నారుల్ని, బైక్‌లపై సందుల్లో వేగంగా వెళ్లే వారినీ తరుముతూ దొరికినవారిని కరుస్తున్నాయి. వీటివల్ల ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురైన కొన్ని ఘటనలు, చిన్నపిల్లలు, బాటసారులపై శునక దాడులు తరచూ సంభవిస్తున్నాయి. ఈ క్రమంలో వల్ల ర్యాబిస్ వ్యాధి వచ్చి చనిపోయేవారి సంఖ్య పెరుగుతోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వీధికుక్కల నియంత్రణకు బల్దియా పశువైద్య విభాగం ఏటా రూ.10కోట్లు ఖర్చు చేస్తున్నా, కుక్కల దాడులు మాత్రం తగ్గనట్లు తెలుస్తోంది. నగరంలో కుక్కల సంఖ్యతో స్థిరంగా ఉన్నా కుక్క కాట్ల ఘటనల సంఖ్య మాత్రం రోజు రోజుకూ పెరుగుతున్నాయి. హైదరాబాదులోని ఒక్క ఫీవర్ హాస్పిటల్‌కే రోజుకి సగటున 80 నుంచి 100 మందికి పైగా పెషెంట్లు కుక్కకాటుకు గురై చికిత్సకు వస్తున్నట్లు వైద్యుల సమాచారం. గత పదేళ్లలో ఒక్క జిహెచ్‌ఎంసీ పరిధిలోనే 3,36,767 మంది ప్రజల కుక్కకాటు కేసులు నమోదవ్వగా, మూడేళ్ళ కాలంలో తెలంగాణలో ర్యాబిస్‌తో చనిపోయిన కేసులు 38 నమోదయినట్లు ఫీవర్ ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. మరోపక్క నగర వ్యాప్తంగా 3లక్షలకు పైగా వీధి కుక్కలు ఉన్నాయని, వీటన్నిటినీ సంరక్షణా కేంద్రాలకు తరలించాలంటే కొంత సమయం పడుతుందని జీహెచ్ ఎంసీ అధికారులు చెబుతున్నారు. అంతే కాకుండా ఒక్క నగరంలో మాత్రమే కాకుండా నగర శివారు ప్రాంతాల్లో కూడా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కేశవ నగర్, కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్దా, లక్ష్మి నగర్ కాలనీ ప్రాంతంలో, పిర్జాదిగూడా మున్సిపాలిటీ, దుండిగల్, నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలోనూ, ఇతర శివారు ప్రాంతాల్లో వీధికుక్కల బెడద అధికమవుతున్నట్లు స్థానికుల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.



**ర్యాబిస్ సోకిన శునకాలు దాడి చేస్తే...**

ర్యాబిస్ వైరస్ సోకిన శునకాలు పిచ్చి పట్టినట్టుగా వ్యవహరిస్తాయని, క్రమంగా వాటి ఆరోగ్యం విషమించి చనిపోతాయని, ఈ క్రమంలో వాటికి ఎదురుపడిన వారిపై దాడిచేసి కరుస్తాయని ఫీవర్ ఆసుపత్రిలో అధికారులు హెచ్చరిస్తున్నారు. అవి సాధారణంగా చలికాలంలో సంపర్క సమయంలో కోపంగా ఉంటూ దాడికి పాల్పడతాయని, వేసవి కాలంలో కూడా అవి విపరీతంగా వ్యవహరించడానికి ఎండ వేడికి, ఆకలికి తట్టుకోలేకపోవడమే కారణమని చెప్పారు. కుక్క కాటుకు గురైనవారు నిర్లక్ష్యం చేసి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని చెబుతున్నారు. కుక్కకాటుకు తగిన చికిత్స తీసుకోకపోతే నీరు, గాలి, శబ్దం వంటివాటిని పెషెంట్ భరించలేడని, గొంతులో షాక్ తగిలినట్లు గింజుకుని కుక్క లాగే మొరుగుతాడని తెలిపారు. ఈ వ్యాధిఉన్న రోగులుగానీ, కుక్కగానీ ఎక్కువ కాలం జీవించరని, సకాలంలో చికిత్స అందించడం వల్ల ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని చెప్పారు. కుక్క కరిస్తే వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతోపాటు, గాయమైనచోట డెట్టాల్ వేసిన నీటితో శుభ్రపరిచి సబ్బుతో కడగాలన్నారు. అనంతరం బెటాడిన్ లోషన్‌రాసి తక్షణమే సమీప ఆసుపత్రికి వెళ్లాలని, 24 గంటలలోపు తప్పనిసరిగా రిగ్(ర్యాబిస్ ఇమ్యూనో గ్లోబలిన్) వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. లోతైన గాయాలయ్యి రక్తస్రావం అవుతున్నట్లయితే చర్మం పూర్తిగా మందగిస్తుందని, అటువంటి సమయంలో వైద్యులు నాలుగు టీకాలతో పాటు యాంటీ ర్యాబిస్ సీరమ్ ఇంజెక్షన్ చేస్తారని తెలిపారు. ఈ చికిత్స చేయించుకుంటే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని తెలియజేశారు.

# పాతబస్తీకి బోనాల పండుగ కళ

**నేటి నుండి లాల్‌దర్వాజ 116వ వార్షిక బోనాల ఉత్సవాలు, ప్రారంభించనున్న నగర పోలీస్ కమిషనర్, జిహెచ్‌ఎంసి కమిషనర్**

**చాంద్రాయణగుట్ట, జూలై 18 ప్రభాతవార్త,** ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలు పాత నగరంలో అన్ని దేవాలయాల్లో శుక్రవారం కలశ స్థాపనతో ప్రారంభంకానున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ప్రారంభమయ్యే ఈ బోనాల ఉత్సవాలు 29వ తేదితో ముగుస్తాయి. ఉదయం పాత బస్తీలోని అన్నిదేవాలయాల్లో అమ్మవార్లకు అభిషేకం, పూజ కార్యక్రమాలు, కలశస్థాపన, శిఖర పూజతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమవుతాయి. ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి భాగ్యనగర్ శ్రీ మహంకాళి బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

**22వ తేదీన సామూహిక ఘటాల ఊరేగింపు...**

బోనాల ఉత్సవాల్లో భాగంగా 22వ తేది ఆదివారం ఘట స్థాపన సామూహిక ఊరేగింపు కార్యక్రమం కనుల పండువగా నిర్వహించడానికి ఊరేగింపు కమిటీ ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏడాది సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు జరిగే రోజునే సాయంత్రం పాతబస్తీలో అమ్మవారి ఘటస్థాపన సామూహిక ఊరేగింపు కార్యక్రమంలో శాలిబండాలోని కాశీ విశ్వనాథ ఆలయం నుంచి ప్రారంభమై లాల్‌దర్వాజ మోడ్ వద్ద ఊరేగింపు కమిటీఆధ్వర్యంలో ప్రముఖులు విచ్చేసి ఘటాలకు స్వాగతం పలుకుతారు. అనంతర ఆలయాల్లో ప్రతిష్టించి తొమ్మిది రోజుపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**లాల్‌దర్వాజలో 116వ వార్షిక బోనాల ఉత్సవాలు....**

పాతనగరంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునే లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి ఆలయం 116వ వార్షిక ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉత్సవాలను పురష్కరించుకొని మొదటి ఆదివారం గోల్కొండలోని శ్రీ జగదాంబ అమ్మవారు, రెండవ ఆదివారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర, మూడవ ఆదివారం పాతనగరంలోని లాల్ దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, శిఖరపూజ, ధ్వజారోహణ, కలశ స్థాపనతో తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. బోనాల జాతరను పురష్కరించుకొని పాతనగరంలోని ప్రధానమైన అన్ని మహాంకాళీ అమ్మవారి దేవాలయాలను ఆలయాల కమిటీ ప్రతినిధులు విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. లాల్ దర్వాజ శ్రీసింహవాహిణి మహంకాళి దేవాలయం, ఉప్పుగూడ శ్రీమహాంకాళీ దేవాలయం, గౌలిపురా భారత మాత, కోట మైసమ్మ దేవాలయం, హరిబౌలి శ్రీఅక్కన్నమాదన్న మహాంకాళీ దేవాలయం, బేలా ముత్యాలమ్మ దేవాలయం, సుల్తాన్‌షాహిలోని శ్రీ జగదాంబ దేవాలయం, మీరాలం మండి శ్రీమాతేశ్వరీ దేవాలయంతోపాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభ కానున్నాయి. 19వ తేదినుంచి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలలో తొలి రోజైన శుక్రవారం ఉదయం లాల్‌దర్వాజ సింహవాహిణి శ్రీ మహంకాళి దేవాలయం 116వ బోనాల ఉత్సవాలలో భాగంగా ఉదయం సప్తశతి పారాయణం, ప్రవచనాలు అనంతరం ఉదయం 8 గంటలకు దేవి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 10.45గంటలకు నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి విచ్చేసి దేవాలయం శిఖర పూజ, ధ్వజారోహణ గావించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తారు.


అమ్మవారి ఆలయం

ఈ ఉత్సవాలలో ఈ నెల 22వ తేదీన ఆదివారం సాయంత్ర శాలిబండ లోని కాశీవిశ్వనాథ దేవాలయం నుండి అమ్మవారి ఘటాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో ప్రతిష్టించి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 28వ తేది అమ్మవారికి బోనాల సమర్పణ, ప్రముఖులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, రా త్రి 8 గంటలకు అమ్మవారి శాంతి కళ్యాణం జరుగుతుంది. 29వ తేదిన సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం భవిష్యవాణి వినిపించే రంగం కార్యక్రమం తరువాత అమ్మవారి ఘటాన్ని ఊరేగింపుగా ఢిల్లీ దర్వాజ వరకు తీసుకొని వెళ్ళడంతో ఉత్సవాలుముగుస్తాయి.

## 20,21 తేదీల్లో "కమ్మ గ్లోబల్ సమ్మిట్ "

**కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జెట్టి కుసుమకుమార్**

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** ఈనెల 20,21 తేదీల్లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసిసి)లో తొలి 'కమ్మ గ్లోబల్ సమ్మిట్ 'ను నిర్వహించనున్నట్లు 'కమ్మ గ్లోబల్ సమ్మిట్ ' ను నిర్వహించనున్నట్లు కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి కుసుమ కుమార్ తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న కమ్మ సామాజిక వర్గ ప్రజలకోసం ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సుమారు 2వేలమందిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని అలాగే పెట్టుబడుల కోసం నిర్వహించే సెషన్‌కు ఐటిమంత్రి శ్రీధర్‌బాబు హాజరవుతారన్నారు. అలాగే చివరిరోజు 21తేదీన రెండుతెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలో ఖమ్మసామాజిక వర్గం నుంచి గెలుపొందిన ప్రజాప్రతినిధులకు సన్మానం చేయనున్నామని దీనికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరుతారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇ.సుబ్బారావు, ఎం.బానుప్రసాద్, వి.శ్రీనివాస్‌రావు, ఎం.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** ప్రజాపాలన ఆరుగ్యారంటీల్లో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మినమ పథకాలు రాని దరఖాస్తుదారుల డేటా సవరణకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. ఈసందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆరుగ్యారంటీలకు దరఖాస్తు చేసుకున్నా రాని వారు డేటా సవరణ కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి డేటా సవరణ చేసుకుని లబ్ధిపొందాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ,ప్రజాపాలన సేవా కేంద్రాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. డేటా సవరణ కోసంవెళ్లే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్‌కార్డు , ఆధార్‌కార్డు, విద్యుత్ సర్వీస్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్పీజి కష్టమర్ ఐడీ, మొబైల్ నెంబర్ తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఈడిఎం రజిత పాల్గొన్నారు.



ప్రజా సేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్,

# అగ్రస్థానానికి ఏకలవ్య బాథమ్

**-మాన్‌సూన్ రెగట్టా పోటీలు**

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** హుస్సేన్‌సాగర్ వేదికగా 15వ మాన్‌సూన్ రెగట్టా పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. నాలుగోరోజు గురువారం అన్ని విభాగాలల్లో రెండేసి రౌండ్లు రేసులు నిర్వహించారు. ఐఎల్‌సిఏ4 బాలుర విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఏకలవ్య బాతం కొన్ని అద్భుతమైన ఫినిషింగ్‌లతో ఫ్లీట్‌లో అగ్రస్థానానికి చేరుకున్నారు. టిఎన్‌సి మైసూర్‌కు చెందిన కృష్ణ దివాకర్ 3వ స్థానానికి , మధ్యప్రదేశ్‌కు చెందిన అక్షత్ దోహ్రేను రెండోస్థానానికి నెట్టేశాడు. మరోవైపు అండర్ 16 అప్టిమిస్ట్ ఫ్లీట్ విభాగంలో తెలంగాణ కుర్రాడు గోవర్ధన్ పల్లార తన అగ్రస్థానాన్ని కొనసాగించాడు. 8,9 రౌండ్ రేసుల్లో 5,6వ స్థానాల్లో నిలిచిన గోవర్ధన్ స్వర్ణపతకం దిశగా ముందుకెళ్తున్నాడు. అయితే ఎస్‌హెచ్ బాబు ట్రోఫీని కైవసం చేసుకోవడానికి మిగిలిన రెండు రేసుల్లో అతను నిలకడ చూపాల్సి ఉంది. తెలంగాణకే చెందిన దీక్షిత 9వ రేసులో 14వ స్థానం నుంచి దూసుకొచ్చి విజయం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఓవరాల్‌గా రెండోస్థానానికి చేరుకుని గోవర్ధన్‌కు గట్టి పోటీ ఇస్తుంది. అండర్ 18 అంతర్జాతీయ 420 మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణ జోడీలు వైష్ణవి వీరవంశం-శ్రవణ్ కత్రావత్, తనుజా కామేశ్వర్ -గణేష్ పీర్కట్ల తొలి రెండు స్థానాలను నిలబెట్టుకున్నారు.



# 20న గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభం

**ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి**

**గచ్చిబౌలి, జూలై 18 ప్రభాతవార్త** ఐటి కారిడార్‌ను అనుసంధానం చేస్తూ ఉన్న రహదారుల మీద ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన గోపన్‌పల్లి ఫ్లైఓవర్‌ను ఈనెల 20వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్‌పల్లి తండా చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన గోపన్‌పల్లి ఫ్లైఓవర్ వన్‌వే నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఐటి కారిడార్ గౌలిదొడ్డి నుంచి తెల్లాపూర్, నల్లగండ్ల వైపు వై ఆకారంలో ఈ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టారు. మొత్తం 28.5 కోట్ల రూపాయల వ్యయంతో నల్లగండ్ల వైపు 430 మీటర్ల పొడవు, తెల్లాపూర్ వైపు 550 మీటర్ల పొడవుతో వన్‌వే తరహాలో ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. ఈనెల 20వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగనుండగా, తుదిదశ పనులు, సుందరీకరణ పనులను గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన పనులు, ప్రారంభోత్సవం కోసం తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఫ్లైఓవర్ కిందఉన్న రహదారిపై బిటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఐటి కారిడార్‌కు అనుసంధానంగా ఉన్న రహదారులను మొత్తం ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొండాపూర్ రహదారి, హెచ్‌సియు రహదారులు తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుండడంతో, గోపన్‌పల్లి రహదారిని విస్తరించినట్లు తెలిపారు. గోపన్‌పల్లి రహదారిలో అతి కీలకమైన తాండ చౌరస్తా వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతుండడంతో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ గోపన్‌పల్లి ఫ్లైఓవర్ నిర్మాణంతో స్థానిక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా పడుతున్న ట్రాఫిక్ కష్టాలకు మోక్షం కలుగుతుందన్నారు. ఐటి కారిడార్ నుంచి తెల్లాపూర్, నల్లగండ్ల వైపు ప్రయాణించే వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిందని, కీలకమైన గోపన్‌పల్లి చౌరస్తావద్ద ట్రాఫిక్ రద్దీతో వాహనదారులు ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి డిప్యూటీ కమీషనర్ రజనీకాంత్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి, జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


గోపన్‌పల్లి ఫైఓవర్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తదితరులు

# శ్రీఉజ్జయినీ మహాకాళీ బోనాలకు పటిష్టమైన ఏర్పాట్లు

**బేగంపేట జూలై 18, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం వద్ద ఈనెల 21,22న జరగనున్న ఆషాడ బోనాల జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయశాఖ కమిషనర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. గురువారం శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి, మహంకాళీ ఇన్స్పెక్టర్ తదితర అధికారులతో చేపడుతున్న ఏర్పాట్లపై ఆయన ఆరా తీసారు. భక్తులకు క్యూలైన్లలో గానీ ఆలయానికి చేరుకున్నాక, అమ్మ వారి దర్శనం విషయంలో గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా దర్శనం చేసుకుని వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికార్లకు సూచించారు. గతంలో ఎన్ని క్యూలైన్ల ఏర్పాటు చేసారు. ఈ ఏడాది క్యూలైన్లు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు. బోనాల లైన్‌తోపాటు ఆలయానికి వచ్చే శివ సత్తులు, బోనం ఎత్తుకుని వచ్చే మహిళలకు ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. కమిషనర్ వెంట రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, సికింద్రాబాద్ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ సంధ్యారాణి, హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, మహంకాళీ ఇన్స్‌పెక్టర్ పరుశురాం ఉన్నారు.


బొనాల ఏర్పాట్ల గురించి సీఐ పరుశురాంతో చర్చిస్తున్న దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు